| | | | |
|---|---|---|---|
| <?xml version="1.0" ?> | | | |
| <?xml-stylesheet type="text/css" href="home.css"?> | | | |
| <Doc id="tel-w-media- | TE00002 | " | lang="Telugu"> |
| <Header type="text"> | | | |
| <encodingDesc> | | | |
| <projectDesc> | CIIL-Telugu Corpora, Monolingual Written Text | | </projectDesc> |
| <samplingDesc> | Simple written text only has been transcribed. Diagrams, pictures, tables and verses have been omitted. Samples taken from page 14-15, 30, 44-45, 60-61, 74-75, 90-91, 104-105, 120-121, 134-135, 150-151 | | </samplingDesc> |
| </encodingDesc> | | | |
| <sourceDesc><br><biblStruct><br><source> | | IGML [Indira Gandhi Memorial Library (University of Hyderabad)] | |
| | <category> | Social Sciences | </category> |
| | <subcategory> | Political Science | </subcategory> |
| | <text> | Book | </text> |
| | <title> | మార్క్సిజమా? మానవతావాదమా? | </title> |
| | <vol> | | </vol> |
| | <issue> | | </issue> |
| </source> | | | |
| <textDes> | | | |
| | <type> | | </type> |
| | <headline> | | </headline> |
| | <author> | వజ్రనఖ | </author> |
| | <translator> | | </translator> |
| | <words> | 2491 | </words> |
| </textDes> | | | |
| <imprint> | | | |
| | <pubPlace> | India-Hyderabad | </pubPlace> |
| | <publisher> | నవభారతి ప్రచురణలు | </publisher> |
| | <pubDate> | 1983 | </pubDate> |
| </imprint> | | | |
| <idno type="CIIL code"> | | 6403 | </idno> |
| <index> | | TE00002 | </index> |
| </biblStruct><br></sourceDesc> | | | |
| <profileDesc><br><creation> | | | |
| | <date> | 26-Nov-2010 | </date> |
| | <inputter> | H.S.Rupa | </inputter> |
| | <proof> | | </proof> |
| </creation> | | | |
| <langUsage> | | Telugu | </langUsage> |
| <wsdUsage> | | | |
| <writingSystem id="ISO/IEC 10646">Universal Multiple-Octet Coded Character Set (UCS).<br></writingSystem> | | | |
| </wsdUsage> | | | |
| <textClass> | | | |
| <channel mode="w"> | | print | </channel> |
| <domain type="public"> | | | </domain> |

| | | |
|---|---|---|
| </textClass><br></profileDesc><br></Header> | | |
| <text><body> | | |
| <p> | **గతితార్కిక భౌతిక వాదం** | </p> |
| <p> | మార్క్సు ప్రతిపాదించిన సిద్ధాంతానికి "గతితార్కిక భౌతికవాదం" అనిపేరు. ఇది కేవలం హేతువాదం మాత్రమేకాదు భౌతికవాదం కూడా ఇందులో మళ్ళీ ఇది కేవలం యాంత్రిక భౌతికవాదం కాదు. గతితార్కిక భౌతికవాదం. మార్క్సిజం చెబుతున్నమాట. ఇది. అయితే హేతువాదంతో కూడిన భౌతికవాదమైనా యాంత్రిక భౌతివాదమైనా, గతితార్కిక భౌతిక వాదమయినా- మార్క్సిజానికి ఆధారశిల భౌతికవాదం. ఈ భౌతికవాదానికి గతితార్కికతను జోడించాడు మార్క్సు. కాబట్టి గతితార్కికతయొక్క లక్షణాలను గురించి చర్చించే ముందు దాని కాధార భూతమైన భౌతికవాద స్వరూపాన్ని తెలుసుకోవటం అవసరం. | </p> |
| <p> | పదార్థం (Matter) అనేది ఏదో చేతనతత్వం కారణంగా ఏర్పడిందని చెప్పటానికి తగిన దాఖలాలులేవని భౌతికవాదులు చెబుతారు. చైతన్యం లేకపోయినట్లైతే జడపదార్థం అసలు ఉండేదికాదు. అని చెప్పేందుకు శాస్త్రీయమైన ఋజువులు లేవని వారి వాదం. | </p> |
| <p> | వారి వాదం ఇలా ఉంటుంది- | </p> |
| <p> | సృష్టినిగురించి ఇంతవరకూ లభ్యమైన సమాచారాన్ని బట్టి (జీవకోటి యొక్క పరిణామ క్రమాన్నిబట్టి) చూచినప్పుడు ప్రారంభంలో అనేక లక్షల సంవత్సరాల పాటు ఈ భూమి మీద జీవరాశులు ఏవీ లేవని తెలుస్తున్నది. మొదట అంతా జడపదార్థంగా ఉండేది. ఎక్కువ సాంద్రత కలిగిన వాయు (Gas) రూపంలో అత్యధిక ఉష్ణోగ్రతలో కేంద్రీకృతమై ఉండేది. ఇందులో ఫోటోన్లు (ఎలక్ట్రాన్లు, పాసిట్రాన్లు, ప్రొటోన్లు, యాంటి ప్రొటోన్లు మొII) ఉండేవి. ఆ వాయువు (Gas) క్రమంగా చల్లబడింది. విస్తరించింది, అందులోని అణువులు రకరకాలుగా మిశ్రమం చెంది ఎన్నో రూపాలు ధరించాయి. గ్రహరాశులు, నక్షత్ర మండలాలు ఏర్పడ్డాయి. దేశ కాలాలు చలనంలో వున్న పదార్థంతో విడదీయరాని విధంగా అనుసంధానింపబడ్డాయి. ఖగోళ శాస్త్రజ్ఞుల ద్వారా విశ్వాంతరాళంలో కనుగొనబడిన కోటానుకోట్ల గ్రహాలలో భూమిమీద తప్ప మరెక్కడా జీవరాశి ఉన్నట్లు కనిపించటం లేదు. ఈ భూమి మీద కూడా జీవరాశి మొదట్లోలేదు. తరువాత తరువాత ఉద్భవించింది. సరిగా ఎప్పుడు అనేది కూడా ఇప్పుడు శాస్త్రజ్ఞులకు అంతు చిక్కింది. జీవి మొదటినుంచీ ఎలా క్రమ పరిణామాన్ని పొందిందో ఎలా లక్షల కోట్లస్వరూపాలుగా వికసించిందో, ఒక అత్యంత సూక్ష్మకణం వృక్షాలుగా జంతువులుగా చివరకు వికాసక్రమంలోని పరమొచ్చస్థాయికి చెందిన మానవులుగా ఎలా క్రమక్రమంగా "ఊర్ధ్వముఖంగా" వికసించిందో ఈనాడు జీవ శాస్త్రజ్ఞులకు కరతలామలకమైన విషయం. | </p> |
| <p> | ఇక జడ పదార్థాన్ని విశ్లేషించిన శాస్త్రజ్ఞులు ప్రకృతిలో సుమారు 5 లక్షల శుద్ధ ద్రవ్యాలు వున్నాయని నిర్ణయించారు. వీనిలోని ప్రతి ద్రవ్యంలోను కోట్లకొలది సూక్ష్మకణా లున్నాయి. ఒక ద్రవ్యంలోవున్న సూక్ష్మకణాలన్నీ ఒకే విధంగా వున్నా వానికీ మరొక ద్రవ్యంలోని సూక్ష్మకణాలకు ఎంతో తేడాఉంటుంది. ప్రతి సూక్ష్మకణంలోను కొన్ని రసాయనిక తత్త్వాలుంటాయి. | </p> |

| | | |
|---|---|---|
| | | |
| <p> | జీ.కాంటర్ చెప్పిన అనంతత్వ ప్రతిపాదన యిలాంటిదే గణితశాస్త్ర సూత్రాలలో కూడ సత్యముల్లె కూడా కొన్ని సూత్రాలను నిరూపించటం సాధ్యం కాదు, అని గణిత శాస్త్రవేత్తలే అంగీకరిస్తున్నారు. గోడల్ అనే శాస్త్రవేత్త 1931లో గణిత శాస్త్రం వంటి దానిలో సత్యము వేరు, సాక్ష్యాధారాలు వేరు (Proof and truth are not the same thing) అని చెప్పటం విడ్డూరమే. అయినా ఇది శాస్త్ర సమ్మతమయిన విషయం హేతువాదులు అంగీకరించే విషయం. | </p> |
| <p> | మరి కొన్ని పరిశోధనల ద్వారా కూడా మెదడు వేరు. చైతన్యం వేరు అనేది ఋజువు అయింది. శాస్త్రవైద్యనిపుణుడు శాస్త్రవేత్త అయిన "లేకులే" మెదడును ఆపరేషన్ చేసి పరిశీలించి మెదడులో ఏ భాగాన్ని అయినాకోసివేస్తే, దానికిసంబంధించిన అవయవాల చలనం మాత్రమే ఆగిపోతుందిగాని, వానిలో చైతన్యం అలాగే ఉంటుందనినిరూపించాడు. ఒక వైపున శాస్త్రజ్ఞానం యిలా చెబుతుంటే "ఇంద్రియ జ్ఞానాన్ని గ్రహించే మెదడు తనసామర్ధ్యాన్ని గోల్పోతే శరీరం తన చైతన్యాన్ని కూడా కోల్పోతుంది." అని చెప్పే మార్క్సిస్టుల భౌతిక వాదం అర్థం లేనిదైపోయింది. | </p> |
| <p> | కాబట్టి చతుర్ముఖుడైన బ్రహ్మదేవుడు ఉన్నాడంటేనో క్షీరసాగరశయనుడైన విష్ణుమూర్తి యోగనిద్రలో ఉన్నాడంటేనో, కైలాసగిరి మీద శివుడు తాండవ నృత్యం చేస్తున్నాడంటేనో మనం విశ్వసించకపోవచ్చునేమోగాని, ఈ సమస్త దృశ్య ప్రపంచాన్ని మన కన్నుల ముందు ఆవిష్కరింపజేస్తూ, మనలను ఈ విశ్వంలో నిలుపుతూ సమస్తానికి ఆధారము సమస్తానికి అతీతము అయిన పరమ చైతన్యం (Supreme consciousness) ఒకటి వున్నదనే సత్యాన్ని మాత్రం గమనించకతప్పదు. మానవతా వాదానికి ఆధారశిల ఇదే. | </p> |
| <p> | **5. మార్క్సిస్టుల చారిత్రక భౌతికవాదం** | </p> |
| <p> | జడపదార్థంనుంచే చైతన్యం వచ్చింది అని చెప్పే భౌతికవాదం గత తార్కిక భౌతిక వాదులయిన మార్క్సిస్టులకు శిరోధార్యమయిన సిద్ధాంతం. ఆ పునాదిపైనే మార్క్సిస్టుల సిద్ధాంత సౌధనిర్మాణంయావత్తు జరిగింది. కనుకనే వారు మానవజాతియొక్క చారిత్రక పరిణామ విషయంలోకూడా సృష్టి విషయంలోవలె జడవాద ధోరణినే అవలంబిస్తారు. ఇది ఒక మార్క్సిస్టుల ఆలోచనకే పరిమితమయిన మాట కాదు. భౌతికవాదులయిన పాశ్చాత్యమేధావులందరి ఆలోచనాధోరణియిదే. | </p> |
| <p> | ఉదాహరణకు "థామస్ హాబ్స్" (Thomas Hobbes) చెప్పిన విషయాలున్నాయి హాబ్స్ ఇలాచెప్పాడు. మానవ సమాజంలో రాజ్యవ్యవస్థ అనేది ఏర్పడకముందు మనుషులు "ప్రాకృతికస్థితి" (State of nature) లో ఉండేవారు. సమాజంలో వ్యవస్థ ఏదీలేదు. రాజు అనేవాడు లేడు. ఆ ప్రాకృతిక స్థితిలో మనుషులందరూ స్వార్థపరులు. స్వార్ధ పూర్తి అనే దొకటే వారిలక్ష్యం. పరస్పర సహకారం వారెరుగరు. తమ తమ స్వార్ధ పూర్తికోసం జీవిస్తున్నందున వారిలో స్పర్ధ ఏర్పడేది. పరస్పర సంఘర్షణలు జరుగుతుండేవి. వారు నిరంతర యుద్ధరతుల్లై ఉండేవారన్నమాట. ఆస్థితిలో వ్యక్తిగతఆస్తి సంస్కృతి, విద్య, లలితకళలు, విజ్ఞానశాస్త్రం, రాకపోకలు, తత్త్వజిజ్ఞాస, కాలగణన మొదలైనవి అసంభవాలు. | </p> |

| | | |
|---|---|---|
| | | |
| <p> | ఈ సందర్భంలో ఉత్పత్తిసాధనాలకూ ఉత్పత్తి సంబంధాలకూ నడుమఉండే వ్యత్యాసాన్ని గురించి మార్క్స్ ఏం చెప్పాడో మరికొంత తెలుసుకోవటం అవసరం ప్రకృతిలోని వనరులు, వారసత్వంగా లభించిన పనిముట్లు, పరికరాలు టెక్నాలజీలో వచ్చిన మార్పులు— ఇవి అన్నీ కలిసి ప్రకృతికి మనిషికీ నడుమఉండే సంబంధాన్ని తెలియజేస్తాయి. ఉత్పత్తి సాధనాలుగా ఉన్న వీనిని అత్యుత్తమమయిన రీతిలో వినియోగించుకొనేందుకు అనువైన సాంఘిక రాజకీయ వ్యవస్థలు మొదలైనవి ఏర్పడుతాయి. వ్యక్తులనడుమ ఉండే సంబంధాలను- ఉత్పత్తి సంబంధాలను- ఇవే నిర్ణయిస్తాయి అని మార్క్స్ అన్నాడు. | </p> |
| <p> | ప్రపంచంలో మిగతామార్పులు వచ్చినట్లుగానే ఉత్పత్తి సాధనాలు కూడ మారుతుంటాయి. ఈ మార్పులకు కారణాలు ఏవైనా కావచ్చు. ఒక క్రొత్త ముడిపదార్థాన్ని కనుగొనవచ్చు ఒక క్రొత్త యంత్రాన్ని కనుగొనవచ్చును. ఉత్పత్తి పద్ధతులలో మెరుగైన విధానాన్ని ఏర్పరచుకోవచ్చు. ఈ మార్పులను చక్కగా వినియోగించుకొనే నిమిత్తం సమాజంలోని ఉత్పత్తి సంబంధాలలో (సమాజవ్యవస్థలలో) మార్పు రాకతప్పదు. అలా మార్పురాకపోతే ఉత్పత్తి సాధనాల సంపూర్ణ వినియోగం జరగదు. | </p> |
| <p> | అప్పుడు అంటే ఉత్పత్తి సంబంధాల పరిమితిని అధిగమించిన స్థాయిలో ఉత్పత్తి సాధనాలు పెరిగినప్పుడు, సమాజంలోని సాంఘిక రాజకీయ వ్యవస్థలు ఉత్పత్తి సాధనలలో మార్పుకు అనుగుణంగా మారనప్పుడు- సమాజంలో ఒక క్లిష్టదశ ఏర్పడుతుంది. అప్పుడు విప్లవ మొక్కటే శరణ్యం, గతంలో గల ఉత్పత్తి సంబంధాలకు, అన్యోన్యసంబంధాలకు గల పునాదిని తలక్రిందులుచేసి పాత వ్యవస్థలను మట్టుపెట్టి క్రొత్త వ్యవస్థకు బాటలు వేయాలంటే హింసాయుతమార్గం తప్పనిసరి అవుతుంది. వర్గసంఘర్షణ ద్వారా ఇది సాధ్యమవుతుంది. "కమ్యూనిస్టు మేనిఫెస్టో" లో మార్క్స్ ఏంగెల్సులు చేసిన ప్రకటన ఇది. ఈవిధంగా వర్గకలహ సిద్ధాంతానికి చారిత్రక భౌతిక వ్యాఖ్యానానికి జతకుదిర్చాడు మార్క్స్. | </p> |
| <p> | అయితే చరిత్రకు మార్క్స్ ఇచ్చిన ఈ భౌతిక (ఆర్థిక) వ్యాఖ్యానం ఎంతవరకు శాస్త్రసమ్మతం? ఎంత వరకు తర్కశుద్ధం?, ఎంతవరకు చారిత్రక సత్యం? అసలు (ఆర్థిక) పరిస్థితులే మనిషిని మారుస్తాయా? లేక మనిషే పరిస్థితులను (అవి ఆర్థికమయినవి గానీ మరేవిగానీ) మారుస్తాడా? వీనినిగురించి వచ్చే అధ్యాయంలో చర్చిద్దాము. | </p> |
| <p> | **మనిషే పరిస్థితుల్ని మారుస్తాడు** | </p> |
| <p> | రాజకీయాధికార సహాయంతో సామాజిక, ఆర్థిక వ్యవస్థలలో (భౌతికమయిన) మార్పులు తీసుకుని వస్తే, వ్యక్తుల మనస్సులలో కూడా తదనుగుణమైన మార్పు వస్తుందని కార్లమార్క్స్ ప్రకటించాడు. మానవుని మనస్సుకు అసలు ప్రత్యేక అస్తిత్వం లేదని మార్క్స్చెప్పాడు. మార్క్స్ కాలంనాటి శాస్త్రవేత్తలు పదార్థమే పరమసత్యమనీ, మనస్సు అనేది పదార్థంలోనుంచి వచ్చిందనీ విశ్వసించారు. | </p> |
| | | |
| <p> | హెగెలు భావవాది మార్క్స్ భౌతికవాది. భావచైతన్యంయొక్క ఆవిష్కరణమే ప్రకృతి అని హెగెలు | </p> |

| | | |
|---|---|---|
| | అన్నాడు. మానవ మస్తిష్కం ద్వారా పదార్థం పొందిన పరిణామమే భావం అని మార్క్స్ చెప్పాడు.<br><br>హెగెలు చేతుల్లో గతితర్కం తలక్రిందు లయిందనీ, దానిని తాను తిరిగి యథాస్థితికి తెచ్చాననీ తన సిద్ధాంత గ్రంథమైన “దాస్ కాపిటల్” (Das Capital) యొక్క ఉపోద్ఘాతంలో మార్క్స్ వ్రాశాడు. | |
| <p> | హెగెలు చెప్పినా మార్క్స్ చెప్పినా “గతితర్కంలో” (dialecticism) లో గతి ఎంత ఉంది., “తర్కం” ఎంత, ఉంది అనే విషయాలు సశాస్త్రీయంగా సహేతుకంగా చర్చించవలసిన అంశాలు వచ్చేఅధ్యాయంలో వీనిని పరిశీలిద్దాము. | </p> |
| <p> | **గతితర్కంలో ‘గతి’ లేదు, ‘తర్కమూ’ లేదు!** | </p> |
| <p> | పదార్థం భావంలోనుంచి రాలేదనీ భావమే పదార్థం యొక్క వికసితరూపమని మార్క్స్ అభిప్రాయం. “సృష్టికి మూలమైన తత్త్వం చైతన్యముకాదు, జడమే. ప్రపంచం ద్వంద్వాత్మకంగా ఉంది. పరస్పర విరుద్ధతత్త్వల ఉత్తరోత్తర సమన్వయం ద్వారా (సంవాదంద్వారా)- గతి తర్కానుసారంగా— ప్రపంచప్రగతి సాగుతోంది, ఇలా నిర్మాణమయ్యే సమష్టితత్త్వం భావాత్మకమైనది కాక, సర్వవిధముల వాస్తవికమయిన ఒక భౌతిక సామ్యస్థితి మాత్రమే. ” | </p> |
| <p> | ఈ గతితార్కిక భౌతికవాదంయొక్క పునాదులపైన మార్క్స్ తన చారిత్రక ఆర్థిక సామాజిక సిద్ధాంతాలను ప్రతిపాదించాడు. మానవ జాతి చరిత్ర అంతటినీ గతితార్కికరీతిలో వాదవివాద సంవాదాల ఉత్తరోత్తర క్రమస్వరూపంగా చిత్రీకరించాడు. బానిస, అర్ధబానిస, పెట్టుబడిదారీ, సమాజవాద సామ్యవాద యుగావిష్కరణనుగురించి వివరించాడు. విప్లవంద్వారా చివరకు సామ్యవాద సమాజం అవతరిస్తుందనీ, అందులో వర్గభేదాలు ఉండనీ. వివాదలు తలెత్తవనీ చెప్పాడు. ఏంగెల్స్ సహకారంతో ప్రతిపాదించిన తన సిద్ధాంతం పూర్తిగా “శాస్త్రీయ” మైనదనీ, దానిద్వారా ఏర్పడే పరిణామం “అనివార్య” మైనదనీ ప్రకటించాడు. | </p> |
| | | |
| <p> | ఆక్సిజన్, హైడ్రోజన్ల వల్ల నీరు ఏర్పడే స్థితిలో అవి విరుద్ధ శక్తులు కావు (మామూలు విరుద్ధ తత్వాలే కావచ్చు) అగ్ని, నూనె విరుద్ధ ధర్మాలు కలిగినవే కాని సమన్వయం కారణంగా అవి దీపం వెలిగేందుకు సాధనాలుగా కలిసి పనిచేస్తాయి. నీరు, నిప్పు వ్యతిరేక గుణములు కలిగినవే. కాని సమన్వయం ద్వారా అవి ఆవిరిని సృష్టించి యంత్రాలను నడుపుతాయి. అంటే ఒకచోట విరోధశక్తులే అయినప్పటికీ మరొకచోట అవే కార్య నిర్వహకములయిన సంఘటిత శక్తులుగా మారాయి. | </p> |
| <p> | కాబట్టి పరస్పర విరుద్ధశక్తుల సంఘర్షణ వల్లనే ప్రగతి వస్తుందనే మార్క్స్సిద్ధాంతం శాస్త్రవిజ్ఞానం పట్ల, హేతువాదం పట్ల మానవజాతి చరిత్రపట్ల ఘోరాపచారం, ఘోరాన్యాయం. మానవ సమాజ వికాసానికి బాటలు వేసేది సమన్వయమే గాని, సంఘర్షణ కాదు. వ్యక్తి, కుటుంబము సంస్థ, సమాజము- మొదలయిన విభిన్న తత్త్వాల నడుమ అంగాంగీభావసంబంధము ఉంటుంది. ఇవి అన్యోన్యాశ్రితములుగా కలిసి మెలిసి ఉంటాయి. వీని నడుమ సౌహార్దం, సామంజస్యం, సమన్వయం ఉంటుంది. పరస్పరావలంబనం-వీని గుణాలు. అంతేగాని వ్యక్తినశించిన తరువాతనే కుటుంబం-నిర్మాణ మవుతుందటం, కుటుంబం మట్టిలో కలిసిపోగా మిగిలిన స్మశాన భూమిలోనే సమాజం | </p> |

| | | |
|---|---|---|
| | నిర్మాణ మవుతుందనటం— ఇది వ్యాధిగ్రస్త మనస్తత్వ చిహ్న మనిపించుకుంటుందిగాని, సశాస్త్రీయ సిద్ధాంత ప్రతిపాదన మనిపించుకోదు. | |
| <p> | ప్రకృతిలోని ప్రతి తత్వమూ ఒకటి మరొకదాంతో అవిభాజ్యమయిన రీతిలో ముడిపడి ఉంది. ప్రతిది అభేద్యమయిన సమష్టి తత్వంలోని ఒక అభిన్నాంశం. సమాజ కుసుమ వికసనానికి అన్ని తత్వాలూ --- ఉండవలసినవే. ఏ ఒక్కతత్వమూ నాశనం కాకూడదు. ప్రకృతిలోని వివిధ తత్వాలు తమ తమ ప్రత్యేక అస్తిత్వాలను (వ్యక్తిత్వాలను) నిలబెట్టుకుంటూనే, పరస్పర విరోధాలుగాని, సంఘర్షణలుగాని, లేకుండా సమగ్ర సుందర సంయమన సమన్వయాలద్వారా జాతీయ-అంతర్జాతీయ-మానవీయ ఏకాత్మక సాక్షాత్కారాన్ని పొందాలి. | </p> |
| <p> | **వర్గవిభజన? వర్గసంఘర్ష?** | </p> |
| <p> | "ఉత్పత్తిశక్తులు సాధనాలు-ఉత్పత్తి సంబంధాల స్థాయిని అధిగమించినప్పుడు-అనగా ఉత్పత్తిసాధనాలలో వచ్చిన మార్పులకు అనుగుణంగా సాంఘిక ఆర్థిక వ్యవస్థలు మార్పుచెందనప్పుడు సమాజంలో ఒక సంకటస్థితి (Crisis) ఏర్పడుతుంది. ఆస్థితిలో యిక విప్లవమే శరణ్యమవుతుంది హింసను అవలంబించకపోతే ప్రాతవ్యవస్థలు క్రొత్త వానికి చోటు యివ్వవు. విప్లవానికి మార్గం వర్గపోరాటమే (class struggle) | </p> |
| <p> | మార్క్సిస్టులు చెప్పేసిద్ధాంతం ఇది. సాంఘికవ్యవస్థను మార్చేందుకు విప్లవమే ఏకైక మార్గమని "కమ్యూనిస్టుమేనిఫెస్టో" (Communist Mannifesto) లో మార్క్స్, ఏంగెల్సులు ప్రకటించారు. | </p> |
| <p> | మార్క్స్ ప్రతిపాదించిన వర్గ కలహసిద్ధాంతానికి (Theory of class struggle) మార్క్స్ చరిత్రను చేసిన భౌతకవాద (ఆర్థిక) విశ్లేషణకూ (Materialistic or Economic interpretation of History) అత్యంత సన్నిహిత సంబంధం ఉంది. | </p> |
| <p> | వర్గకలహసిద్ధాంతాన్ని గురించి చర్చించేముందు వర్గాలనుగురించి, వర్గవిభజనగురించి మార్క్స్కున్న కల్పన ఏమిటో గ్రహించటం అవసరం. | </p> |
| <p> | ప్రతిసమాజమూ ఆగర్భశత్రువులయిన రెండు ఆర్థిక వర్గాలుగా విభజింపబడి ఉన్నదని మార్క్స్ అభిప్రాయం. ఉత్పత్తిసాధనాలు (భూమి, పెట్టుబడి మొ॥) కలిగిఉన్న కొద్దిమంది-అనగా ధనికవర్గం ఒక వైపున, ఆస్తిపాస్తులు ఏమీలేక కేవలం రెక్కలే ఆధారంగా జీవిస్తూ తమశ్రమను ఉత్పత్తిదారులకు అమ్మి పొట్టపోసుకునే పేదలవర్గం మరొక వైపున—ఇలా రెండు వర్గాలు ఉన్నాయి. | </p> |
| | | |
| <p> | ఈ "లేబిల్" పది గంటల శ్రమ ఫలితాన్ని అనగా 10 గంటల శ్రమ విలువను తెలియజేస్తుంది. కాని ఫ్యాక్టరీ యజమాని కొన్నప్పుడు అదే శ్రమ యొక్క "లేబిల్" 3 గంటల విలువే. కార్మికుడు బ్రతకటానికి 3 గంటల శ్రమ చాలు గనుక, ఆ 3 గంటల శ్రమ విలువకే అతను 10 గంటల పనిచేయటనికి సిద్ధమవుతాడు. ఈ విధంగా 3 గంటల శ్రమ విలువను 10 గంటల శ్రమ ఫలితంగా అమ్మి పెట్టుబడిదారు సొమ్ము చేసుకుంటాడు. ఇలా శ్రమ యొక్క కొన్నవెల కంటె అమ్మకపు వెల అనేక రెట్లు ఎక్కువగా ఉంటుంది. 10 గంటల శ్రమ విలువలో నుండి 3 గంటల విలువను మాత్రమే | </p> |

| | | |
|---|---|---|
| | కార్మికులకు యివ్వటం జరుగుతుంది; మిగిలిన 7 గంటల శ్రమ విలువను పెట్టుబడిదారు లేదా ఫ్యాక్టరీ యజమాని తన జేబులో వేసుకుంటాడు. మిగులు విలువ (Surplus Value) అంటే యిదే. పెట్టుబడిదారీవ్యవస్థ యావత్తూ మిగులువిలువ పైనే ఆధారపడి వుందని మార్క్స్ సిద్ధాంతం. | |
| <p> | ఈ వ్యవస్థలో లాభాల కోసం స్పర్థ ఎక్కువగా ఉంటుంది. ఫ్యాక్టరీ యజమానులు లేదా పెట్టుబడిదారులు ఒకరి కంటె ఇంకొకరు ఎక్కువ లాభాలు గడించాలని పోటీ పడుతుంటారు. ఈ పరుగుపందెంలో అంతకంతకు వారు ఒకరిని మించి ఒకరు లాభాలు సంపాదించటం సహజమే. మరి ఈ లాభాలు కార్మికులను పీడిస్తేగాని రావు. కార్మికులకు వేతనాలు ఎంత తక్కువ యిస్తే లాభాలు అంత ఎక్కువ మిగులుతాయి. పీడించటమంటే మిగులు విలువను వీలయినంత పెంచుకోవటమే. ఫ్యాక్టరీ యజమానులు మిగులు విలువను పెంచేందుకు ఎటువంటి ప్రయత్నాలు చేస్తారో వాటిని గురించి కూడా మార్క్స్ విశ్లేషించి చూపించటానికి ప్రయత్నించాడు. | </p> |
| <p> | ఈ విధంగా కార్ల్ మార్క్స్ సిద్ధాంతానుసారం పెట్టుబడిదారీ వ్యవస్థలో కొద్దిమంది పెట్టుబడిదారులు స్వార్థంతో కార్మికులను దోపిడి చేస్తారు. ధనవంతులు యింకా ధనవంతు లవుతారు. కార్మికులకు ఘోరమైన అన్యాయం జరుగుతుంది. ధనిక, పేదవర్గాల నడుమ పెద్దఅఘాతం ఏర్పడుతుంది. విద్వేషం పెరుగుతుంది. సంఘర్షణ అనివార్యమవుతుంది. మార్క్స్ చెప్పిన మిగులు విలువ సిద్ధాంత స్వరూపం సూక్ష్మంగా యిది. | </p> |
| <p> | మిగులు విలువ సిద్ధాంతం ద్వారా కార్మికులు ఏ విధంగా ఎటువంటి దోపిడీకి గురి అవుతున్నారో వర్ణించటం బహుతేలిక అయిన విషయమే. అయితే ఈ మిగులువిలువ సిద్ధాంతం అపరివర్తనీయమయిన శాశ్వతమా? ప్రపంచంలో డబ్బున్న వాళ్ళందరూ యిలా బీదల రక్తాన్ని త్రాగే నరరూప రాక్షసులుగానే వుంటారా? ధనానికీ దౌష్ట్యానికి అంతటి అవినాభావ సంబంధం ఉన్నదా? ఇటువంటి ప్రశ్నలను గురించిన శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించవలసిన అగత్యం వుంది. చారిత్రక వాస్తవాలను పరిశీలించి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. | </p> |
| | | |
| <p> | కాని సంపన్నుడైన వ్యక్తి (మార్క్సిస్టుల పరిభాషలో బూర్జువా) దోపిడిదారు (Exploiter) అనేది సిద్ధాంతంగా ఒప్పుకుంటే- హేతువాదాన్ని బట్టి సామాజిక సంపద అంతటినీ హస్తగతం చేసుకుని గుత్తాధిపత్యం వహించే పార్టీ నియతృత్వ ప్రభుత్వాన్ని "దోపిడీదారుల పెద్దన్న" అని అనాలి కదామరి! అంతకుముంది సమాజంలో ఎవరైన దోపిడీకి తలపడితే వారిని శిక్షించేందుకు లేదా అదుపులో వుంచేందుకు ప్రభుత్వం అంటూ ఒకటి వుండేది. ఇప్పుడు ప్రభుత్వమే దోపిడీ మొదలు పెడితే అదుపు ఏమిటి? అడ్డు ఏమిటి? ఇది శ్రామికుల ప్రభుత్వం కనుక దోపిడియే వుండదు అని అంటారా? శ్రామికుల ప్రభుత్వం అని ముద్దుగా పేరు పెట్టుకున్నా అధికారంలో వుండేది కమ్యూనిస్టు పార్టీయేకదా, లేక ఆపార్టీ పెత్తందార్లే కదా. శ్రామికులంతా కలిసి మూకవుమ్మడిగా రాజ్యపాలనా యంత్రాంగాన్ని నిర్వహించలేరు కదా, వారి పేరిట లేదా వారి పేరును సాకుగా పెట్టుగుని పార్టీ నియతృత్వం ఏర్పడుతుంది. అట్టి రాజ్యంలో మిగులు విలువలపై అధికారం ఎవరికుంటుంది? ప్రభుత్వానికే కదా, అంటే కార్మికుల అదనపు శ్రమ విలువపై హక్కు నియంతృత్వ ప్రభుత్వానిది. ఆ ప్రభుత్వంయొక్క లేక | </p> |

| | | |
|---|---|---|
| | ఆ ప్రభుత్వాన్ని నడిపే నియంతయొక్క ఇష్టాఇష్టాల మీద, దయాదాక్షిణ్యాల మీద శ్రమ విలువ యొక్క గాని, మిగులువిలువ యొక్కగాని వితరణ ఆధారపడివుంటుంది. నిజానికి శ్రామికుల మిగులువిలువపై అధికారం ఎవరికి వుండాలి? పెట్టుబడిదారీ వ్యవస్థలో వున్నట్లు యజమానికో, సోషలిస్టు వ్యవస్థలో వున్నట్లు నియంతృత్వ ప్రభుత్వానికో వుండటం సబబా, లేక శ్రామికుల మిగులు విలువపై శ్రామికులకే హక్కు ఉండడం సబబా? వారిదైన శ్రమవిలువపై వారికే హక్కు వున్నప్పుడే అది ఆదర్శస్థితి అనిపించు కుంటుంది. ఆ మిగులు విలువను అనుభవించటానికి గాని, తనతోటివారికి వితరణ చేయటానికిగాని వారికి స్వాతంత్ర్యంలేనినాడు అది శ్రామిక రాజ్యమూకాదు, చట్టుబండలూకాదు; చిన్న రాక్షసి వదిలి బ్రహ్మరాక్షసి పట్టు కొన్నట్లు అవుతుంది. అదివరకు శ్రామికులు పోరాటం సలిపే అవకాశం అన్నా ఉండేది ఇప్పుడు అదికూడా లేకుండాపోతుంది. రష్యాలో ఒకకోటి అరవైలక్షల మందినీ, చైనాలో ఒకకోటి ఇరవైలక్షల మందనీ హతమార్చారంటే, అంతకు రెట్టింపు సంఖ్యలో ఆ దేశాలలోని నిర్బంధ శిబిరాలలో మనుషుల్ని నరక యాతనలకు గురిచేశారంటే కారణం కండ్లకు పొరలుకప్పే యీ తప్పుడు సిద్ధాంతమేకాని మరొకటి కాదు. | |
| <p> | శ్రమవిలువయొక్క వితరణదాకా ఎందుకు, శ్రమ విలువను నిర్ణయించటం ఎలా అన్నప్రశ్నకు సమాధానం ఏమిటి? శ్రమకు మూల్యాన్ని నిర్ణయించేది ఎలా? అసలు నిశ్చయించ గలరా నియంతలు? కార్మికులు, కర్షకులు అనే కాదు- కవులు, కళాకారులు అనే కాదు- వైజ్ఞానికులు తత్వవేతల అనికూడాకాదు- ఏ వృత్తిలోఉన్నా, ఏ స్థాయిలోఉన్నా ఆయా పనులుచేసే వ్యక్తుల శ్రమ విలువను, ఆ శ్రమ చేయటానికి వెనుక వారిలో ఉండే ప్రేరణను తెలుసుకొనే విచక్షణ, అవకాశం, అర్హత ప్రభుత్వ యంత్రాంగాన్ని హస్తగత మొనరించుకున్నంత మాత్రాన పార్టీ అధినేతలకు ఏర్పడుతుందా? అధికారంలోకి రాగానే వారు అతి మానవులుగా (super man) పరిణతి చెందుతారా? ఇంతకు మార్క్సిస్టులు శ్రామిక నియతృత్వంలో ప్రజలకు యిచ్చే హామీ ఏమిటి? “శక్తికొద్దీపని, పనిని బట్టి జీతం” అనేకదా వారు చెబుతున్నది? “శక్తికొద్ది” పనిచేయటానికి ప్రేరణ అందరికి ఆర్థికమయినదే వుంటుందా? | </p> |
| | | |
| <p> | ఇంతలో ఆ బ్రహ్మాణువు బ్రద్దలైపోయింది. దానిముక్కలు అన్నివైపులకు ఎగిరిపోయాయి. విశ్వవిస్తరణ ఆరంభమైంది. ఇలా విశ్వపదార్థం మొదట ఒకే ముద్దవలె ఉండి కాల ప్రారంభక్షణంలో (Zero time) బ్రద్దలైపోయిందని చెప్పే ఈ వాదాన్ని శాస్త్రజ్ఞులు “పెద్ద ప్రేలుడు సిద్ధాంతం” (Big bang theory) అన్నారు. దీనిని విశ్వ పరిణామ వాదం (Evolution theory of universe) అనికూడా అంటారు. | </p> |
| <p> | ఇంతవరకు శాస్త్రజ్ఞులు చెప్పారు బాగానేఉంది. కాని ఈ విశ్వపరిణామవాదంలో ఈశతాబ్దంలో ఎన్నోమార్పులు, చేర్పులు వచ్చాయి. డాక్టర్ ఆర్. సి. టాల్మన్ మొదలయినవారు. ఈ విశ్వవిస్తరణ యిలా అనంతంగా జరుగుతూపోదనీ, అది తాత్కాలికమేననీ, కొంతకాలానికి విస్తరణ ఆగిపోతుందనీ చెప్పారు. విస్తరణ ఆగినప్పుడు మళ్ళీ ముకుళింపు ప్రారంభమవుతుంది. అలాగా విశ్వపదార్థం కుదించుకొని కుదించుకొని పూర్వంవలెనే ఒక బ్రహ్మాండమైన అణురూపం పొందుతుంది. తిరిగి ఆ స్థితిలో ప్రేలుడుజరిగి మళ్ళీవిస్తరణ ఆరంభమవుతుంది. ప్రేలుడు, విస్తరణ, ముకుళింపు | </p> |

| | | |
|---|---|---|
| | (Projection, Evolution, involution) ఈ కార్యక్రమం అనంతకాలంగా జరుగుతున్నది. ఇంకా అనంతకాలం జరుగుతుంది. అంతం అనేది లేకుండా విశ్వవిస్తరణ, విశ్వముకుళన (సృష్టి, స్థితి, లయాలు అనేవి పాతమాటలు కదా!) అనేవి జరుగుతున్నాయని శాస్త్రవేత్తలు ఈనాడు భావిస్తున్నారు. విశ్వపరిణామవాదంలో వచ్చిన ఈ మార్పులో పరిష్కృతమైన విశ్వ పరిణామవాదాన్ని విశ్వస్పందన, సిద్ధాంతం (Pulsation Theory of universe) అని అన్నారు. | |
| <p> | ఈ విశ్వస్పందన సిద్ధాంతాన్ని బలపరిచే సాక్ష్యాధారాలు ఈనాడు శాస్త్రజ్ఞులకు ఎన్నో లభ్యమవుతున్నాయి. "అలాన్ శాండేజ్" అనే శాస్త్రవేత్త విశ్వసరిహద్దులలో సుదూరంగాఉన్న "క్వాజార్ల" పలాయనవేగం తగ్గుతున్నదని గమనించాడు. క్వాజార్ల వేగమేకాదు మామూలు గాలక్సీల వేగంకూడా ఎప్పటికో ఒకప్పటికి తగ్గిపోకతప్పదు. అవి క్రమంగా గ్రావిటేషనల్ శక్తులకు లోబడి తిరిగి సన్నిహితం కాక తప్పదు. ఈ విధంగా కొన్నివేల కోట్లసంవత్సరాలనాడు ఈవిశ్వం జన్మించింది. మరి కొన్ని వేలకోట్ల సంవత్సరాలు గడిచేసరికి అది మరణిస్తుంది. అప్పుడు సూర్యుడు ఉండడు. గ్రహాలు ఉండవు. నక్షత్రాలు ఉండవు. గాలక్సీలుండవు. జీవపదార్థం ఉండదు. వేడిమిఉండదు. కాంతిఉండదు. కాలమే అంతరిస్తుంది. శూన్యమైపోయిన రోదసిని మృత్యుశైత్యం ఆవరిస్తుంది. | </p> |
| <p> | పెద్దప్రేలుడు (Big bang) జరిగి ఇప్పటికి 1000 కోట్ల సంవత్సరాలు గడచి ఉండవచ్చు. మరొక 5000 కోట్ల సంవత్సరాలవరకు విశ్వవిస్తరణ జరుగుతుంది. అక్కడినుండి విశ్వముకుళన ప్రారంభమవుతుంది. తరువాత 6000 కోట్ల సంవత్సరాలు గడిచేసరికి తిరిగి మొదటి స్థితికి చేరుకుంటుంది. అంటే విశ్వ ఆయుర్దాయం 12000 కోట్ల సంవత్సరాలు. ఇది "స్టీవెన్ వెయిన్బర్గ్" అనే శాస్త్రజ్ఞుడు వేసినలెక్క. | </p> |
| <p> | అమెరికన్ రోదసీ పరిశోధనసంస్థ "నాసా" 1977 ఆగష్టు 12వ తేదిన ఒక అంతరిక్ష వేధశాలను ప్రయోగించింది. దీనిద్వారా 1978 ఫిబ్రవరిలో అందిన సంకేతాలను బట్టి విశ్వవిస్తరణ అనంతంగా సాగిపోదనీ, కొంతకాలానికి ఆగిపోతుందనీ, ఎప్పటికైనా ఈ విశ్వం కుదించుకుపోయి ఒక బిందువుగా కేంద్రీకృతం అవుతుందనీ, ఇలా "చక్రనేమిక్రమేణ" జరుగుతుంటుందనీ చెప్పే విశ్వస్పందన సిద్ధాంతానికి సరిక్రొత్త సాక్ష్యాధారం లభించినట్లయింది. | </p> |
| | | |
| <p> | **ప్రపంచంలో మార్క్సిజం ఎందుకు విఫలం అయింది?** | </p> |
| <p> | కార్మిక విప్లవానికి నాయకత్వం వహించేది శ్రామిక వర్గమేనని మార్క్స్ చెప్పాడు. ఈ శ్రామికవర్గానికి మార్గదర్శనం చేసేది, కమ్యూనిస్టుపార్టీ అని లెనిన్ చెప్పాడు. శ్రామిక నియంతృత్వం స్థాపించబడిన తరువాతకూడా ప్రభుత్వానికి ఉన్న అధికారంకంటె కూడా కమ్యూనిస్టు పార్టీకుండే అధికారమే ఎక్కువఅనీ, ఆధిపత్యం ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీదేననీ లెనిన్ చెప్పాడు. ఎందుచేతంటే రాజ్యవిలీనీకరణం అయిన తరువాత, ప్రపంచంలోని జాతులన్నీ తమ తమ అస్తిత్వాలు కోల్పోయిన తరువాత, దేశాలనడుమఉండే సరిహద్దులన్నీ సమాప్తమయిపోయిన తరువాత ప్రపంచంలో కేవలం ఒకేఒక వర్గం అంటే శ్రామికవర్గం అంటే ఆ శ్రామికవర్గాన్ని నడిపించే కమ్యూనిస్టుపార్టీ మిగిలిఉంటుంది. అని మార్క్స్సిద్ధాంతం. | </p> |

| | | |
|---|---|---|
| <p> | అయితే పోలెండులో ఈ నడుమ ఫ్యాక్టరీకూలీలు ఈ సిద్ధాంతాన్ని అంగీకరించటంలేదు. ప్రభుత్వాన్ని కైవసం చేసుకుని నిరంకుశంగా ప్రవర్తిస్తున్న కమ్యూనిస్టుపార్టీ తమ (శ్రామికవర్గ) శ్రేయస్సును కాంక్షిస్తుందనిగాని తమ ప్రయోజనాలకొరకు కృషిచేస్తుందనిగాని వారు విశ్వసించటంలేదు. కమ్యూనిస్టుపార్టీ మోచేతిక్రింద పనిచేసే కార్మికసంఘాలు కార్మికప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని పనిచేయ గల్గుతాయని వారు ఒప్పుకోవటం లేదు. కమ్యూనిస్టు దేశాలలో కార్మికులు తమ హక్కులకోసం పోరాడవలసిన అగత్యంగాని సమ్మెలు చేయవలసిన అగత్యంగాని లేదంటే యిప్పుడు పోలెండు కార్మికులు అంగీకరించనే అంగీకరించరు. కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వంలో ఉన్నది కనుక కార్మికులకు భూలోకస్వర్గం ఏర్పడుతుందనే వాదనను వారు ఇప్పుడు ఖండిస్తున్నారు. | </p> |
| <p> | ఇక చైనాలో మావో మావోయిజాన్ని రూపురేఖలు కూడా చేయాలని ఒక పెద్దఉద్యమమే బయలుదేరింది. చైనాలో బహిరంగస్థలాలలో ఎక్కడా మావో విగ్రహాలుగాని మావోసూక్తులుగాని కనిపించేందుకు వీలులేదని నిషేధిస్తూ చైనా కమ్యూనిస్టుపార్టీ ఆదేశాలు జారీచేసింది. మావోకు ఏవిధమయిర స్మృతి చిహ్నాలు లేకుండా చేయాలని వారు ప్రయత్నిస్తున్నారు, ఎక్కడయిన ఆర్థిక సామాజిక సాంస్కృతిక కేంద్రాలలో మావోపేరిట ఏవయినా పనులు జరుగుతుంటే అక్కడకూడా వెంటనే మావోపేరులేకుండా చేయాలని ఆదేశాలు యిచ్చారు- దీనికి చైనా కమ్యూనిస్టుపార్టీవారు చెప్పేకారణం ఎమిటి? మావో విగ్రహాలను మావో చిత్రపటాలను, మావో సూక్తులను ఈ విధంగా ప్రతిచోట ప్రదర్శించటంలో కళాదృష్టి లేదనీ దీనివల్ల ప్రజలమనస్సులో జుగుప్సా భావన ఏర్పడుతుందని వారిప్రచారం! | </p> |
| <p> | మావో మరణించిన నాలుగేండ్లలోనే చైనాలో మావోకు ఈగతి పట్టింది. ఇదిచూస్తుంటే స్టాలిన్ మరణించిన తరువాత రష్యాలో స్టాలిన్కు పట్టినదుర్గతి కండ్లముందువచ్చి నిలుస్తుంది. 1953 లో స్టాలిన్ మరణించనతరువాత 1955లో కృశ్చేవ్పార్టీ కాంగ్రెస్లో స్టాలిన్ జరిపిన అత్యాచారాలను అతనుచేసిన తప్పులను దుయ్యపట్టాడు. రష్యాలో సర్వత్రవున్న స్టాలిన్ విగ్రహాలను పగులగొట్టించాడు. ఇలాంటిపనే చైనాలో జరుగుతున్నది. | </p> |
| | | |
| <p> | ఎవరూ రాకపోయేసరికి గృహస్థ బయలుదేరాడు. “నేను వెళ్ళి వాళ్ళను నాలుగు బాది లాక్కొని చక్కా వస్తాను. నీవు కాస్తయింటి దగ్గర వుండు,” అని అతిథిలో చెప్పి వెళ్ళాడు. | </p> |
| <p> | కోపంతో చెరువువద్దకు వెళ్లాడు. అక్కడ జనం అందరూ తన కుటుంబసభ్యుల చుట్టూచేరి క్రింద కూర్చుని దుఃఖ సముద్రంలో మునిగివున్నారు, ఆ దృశ్యాన్ని చూసి అతనికోపం ఆశ్చర్యంగా మారిపోయింది. తన భార్య ఉన్నచోటికి వెళ్ళి ఏమయింది” అని అడిగాడు. | </p> |
| <p> | ఆమె ఒక్కసారి ముక్కుచీది, “నేను నా నోటితో చెప్పలేను. దాన్నే అడుగు,” అని పెద్ద పిల్లను చూపించింది. | </p> |
| <p> | అతను తన పెద్దకుమార్తె వైపు తిరిగాడు. ఏడుపులు పెడ బొబ్బలతో ఆమె అప్పటికే ముద్దగా అయిపోయింది. ఆమె మొదలుపెట్టింది. | </p> |
| <p> | “నేను యిప్పుడు పెద్దదాన్ని అయినాను.” | </p> |

| | | |
|---|---|---|
| <p> | “అవును తల్లీ, అయినావు.” | </p> |
| <p> | “ఒకటి రెండేండ్లలో మీరు నాకు పెండ్లి చేస్తారు.” | </p> |
| <p> | “చేయాలనే అనుకుంటున్నాము.” | </p> |
| <p> | “ఇంకో ఏడాదికి పిల్లవాడు పుడతాడు” | </p> |
| <p> | “దైవకృప” అన్నాడు తండ్రి. | </p> |
| <p> | “వాడికి రెండేళ్ళురాగానే నడవటం, పరుగెత్తటం వస్తాయి. వాళ్ళ నాన్న బుల్లి చెప్పులజత కొనిపెడతాడు. అప్పుడు పిల్లలతో ఆడుకొనేందుకు వాడు చెరువు గట్టుకు వచ్చి, చెట్టు ఎక్కి వంగిఉన్న ఆ కొమ్మమీది నుండి నా నోటితో ఎలా చెప్పేది?— జారి క్రిందపడి కాలు విరగ్గొట్టుకున్నాడు!” ఆమె తన ముఖాన్ని చేతులతో కప్పుకొని పెద్దగా ఏడవ సాగింది. | </p> |
| <p> | ఆ గృహస్థు కూడా యింతటి దుస్సహమైనటువంటి వార్త చెవినోకగానే నిట్టనిలువునా చెట్టులాగా కూలిపోయాడు, మనస్సు చెడిపోయి కట్టుకున్న పంచను క్రిందినుంచి పైకి నిలువునా చించివేసుకున్నాడు. పంచెచెంగును మొహాన కప్పుకొని తానూ విలపించటం ఆరంభించాడు. | </p> |
| <p> | అయ్యో నాయనా! నాచిట్టి మనుమడా! నాబుల్లి మనుమడా! ఎంత పనిచేశావురా” | </p> |
| <p> | అతను కూడా నేలమీద కూలబడి దుఃఖ పారవశ్యంతో మునిగిపోయాడు. | </p> |
| <p> | ఇక్కడ దప్పిక ఎక్కువై ఎదురు చూసి విసిగి పోయిన వ్యక్తి లాభం లేదనుకొని చెరువు దగ్గరకు తానే బయలుదేరి వచ్చాడు. అక్కడ ఉన్నవారంతా యమధర్మరాజు ముందు నిల్చుని మొరపెట్టుకుంటున్న పాపాత్ములులాగా కేకలు పెట్టటంచూశాడు. వారి నడుమ గృహస్థు దీనవదనంతో తలదించుకుని కూర్చుని ఉన్నాడు. అతని దగ్గరికే వెళ్ళి అడుగుదామని ప్రయత్నించాడు. గృహస్థు తన ముఖంమీద ఉన్న గుడ్డముక్కను తొలగించి ఒక క్షణం చూశాడు. ఏదో చెబుదామనుకున్నాడు. ఇంతలో విషాదవార్త స్మరణకు వచ్చినట్లుంది, తట్టుకోలేకపోయినాడు. మళ్ళీ తన ముఖాన్ని దాచుకుని ఏడవసాగాడు. | </p> |
| <p> | “అయ్యో నా బిడ్డా! నా ముద్దుల మనుమడా! నేను చావకుండా యింకా ఎందుకు ఉన్నాను, ఓనా చిట్టితండ్రి!” | </p> |
| <p> | అక్కడ ఉన్న స్త్రీలలో ఒకామె ఈ వచ్చిన వ్యక్తి చొక్కాపట్టుకుని లాగి చెప్పింది. | </p> |

</body></text>
</Doc>